



www.manavaarthamirror.com

# మన వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

సంపుటి 02 — సంచిక 119 — రంగారెడ్డి — గురువారం 24 సెప్టెంబర్ 2026 — ఎడిటర్ :శ్రీధర్‌యాదవ్ — పేజీలు :8 — వెల:4/రూ


## మారేళ్లపాడు పథకానికి జలాల శ్రీకారం

- గోదావరి జలాలను తుమ్మల చెరువుకు విడుదల
- మంత్రులు తుమ్మల, పొంగులేటి చేతుల మీదుగా ప్రారంభం
- సాగునీటి విస్తరణకు భారీ ప్రణాళికలు
- వేలాది ఎకరాలకు నీరందించే లక్ష్యంతో చర్యలు

2లో



## శ్రీరామనవమికల్లా ఆలయ పనులు పూర్తి చేయాలి

- భద్రాచలం అభివృద్ధిపై మంత్రి సమీక్ష
- పనుల్లో వేగం పెంచాలని అధికారులకు ఆదేశం
- నాణ్యత, శాస్త్రోక్తతలో రాజీ వద్దని స్పష్టం
- పుష్కరాల నాటికి ప్రధాన పనుల పూర్తి లక్ష్యం



భద్రాచలం, సెప్టెంబర్ 23.

భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ పునరుద్ధరణ, అభివృద్ధి పనులను రాబోయే శ్రీరామ నవమికి ముందే పూర్తి చేయాలని మంత్రి పొ ంగ ు లేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. భద్ర ాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో

## ఇంజనీర్ల సూచనలు ప్రభుత్వానికి అవసరం

- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి.
- ఎల్‌నినో ప్రభావంపై సదస్సు నిర్వహణ
- గుర్రం కోటిరెడ్డి సేవలకు నివాళులు





## భారీ వర్షాలపై కలెక్టర్లకు మంత్రి ఆదేశాలు

- రెడ్ అలర్ట్ జిల్లాల్లో అప్రమత్తత పెంచాలి
- ముందస్తు సహాయక చర్యలు వేగవంతం చేయాలి
- ప్రజల భద్రతకు ప్రత్యేక ప్రణాళికలు అమలు
- కంట్రోల్ రూమ్‌లు నిరంతరం అందుబాటులో ఉండాలి
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

అల్పపీడనం ప్రభావంతో తెలంగాణ రాష్ట్రంలో మరో రెండు రోజుల పాటు భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో రాష్ట్ర రెవెన్యూ, విపత్తు నిర్వహణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్లకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా రెడ్ అలర్ట్ ప్రకటించిన జిల్లాల్లో అధికారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి

## ఖద్దరు వెనుక కన్నీటి తడి!




- రాజకీయం మోజులో జీవితాలు అతలాకుతలం
- దర్పం కోసం ఖరీదైన కార్ల కొనుగోలు
- ఆపై స్థాయికి మించి ఖర్చులు హారతి కర్పూరంలా కరిగిపోతున్న ఆస్తులు
- అప్పుల్లో కూరుకుపోతున్న చోటా, మోటా లీడర్లు

రాజకీయం మోజు ఎన్నో జీవితాలను అతలాకుతలం చేస్తోంది. పదవులు రాని వాళ్లే కాదు, పదవులు అనుభవిస్తున్న వారూ ఇబ్బం దుల్లో ఉన్నారు. హోదా, దర్పం కోసం స్థాయికి మించి ఖర్చులు పెడుతున్నారు. గ్రామ/పట్టణ, మండల, నియోజక వర్గ స్థాయి నాయకులు ఆఖరుకు జిల్లా స్థాయికి ఎదిగిన వాళ్లు సైతం చేస్తున్న ఖర్చులు గుది బ ండగా మారుతున్నాయి. సర్పంచ్/కౌన్సిలర్, ఎం పీటీసీ, ఎంపీపీ, జడ్పీటీసీ, సహకార సంఘాల చైర్మ న్లు.. లాంటి పదవులతో పాటు చోటామోటా నామి నేటెడ్ పదవులు దక్కించుకున్నవారు తాము స ం పాదించేది ఏమోగానీ అడ్డగోలు ఖర్చులతో రోడ్డున పడుతున్నారు. రాకీయాల్లో రాణించేది కొందరే. కానీ అందరూ ఆశలు పెట్టు కు ంటారు. పద వుల మీద వ్యామోహంతో ఎన్నికల్లో తలపడి రూ. లక్షలు ఖర్చు చేస్తున్నారు. అయితే ఎన్నికల్లో ఓడిన వాళ్లే కాదు గెలిచిన వాళ్లు కూడా సంతోషంగా లేరని వాళ్ల ఆర్థిక స్థితిని చూస్తే స్పష్టమ వుతోంది. రాజకీయాల్లో ఎదురుదెబ్బలు తిని నిలదొక్కుకున్నోళ్లు మాత్రమే ఆచితూచి ఖర్చు చేస్తున్నారు.

2



## తెలంగాణ ఈగల్ ఫోర్స్‌కు ముఖ్యమంత్రి అభినందనలు

మాదకద్రవ్యాల విక్రయం, వినియోగాన్ని స మూలంగా నిర్మూలించాలనే లక్ష్యంతో తెలం గాణ ప్రభుత్వం చేపట్టిన చర్యలకు ఈగల్ ఫోర్స్ సాధించిన జాతీయ స్థాయి గుర్తింపు నిదర్శనమని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి పేర్కొన్నాం ు.రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల యాం టీ నార్కోటిక్స్ టాస్క్ ఫోర్స్ 3వ జాతీయ సదస్సులో ఈగల్ ఫోర్స్ డైరెక్టర్ సందీప్ శాండిల్య అత్యుత్తమ అవార్డును అందుకోవడం రాష్ట్ర పోలీసు శా ఖకు, తెలంగాణ రాష్ట్రానికి గర్వకార ణమని ము ఖ్యమంత్రి పేర్కొన్నారు. మాదకద్రవ్యాల నియంత్రణలో తెలంగాణ అనుసరిస్తున్న సమర్థవంతమైన విధానాలకు ఈ జాతీయ గుర్తింపు మరింత ప్రోత్సాహాన్ని అం ది స్తుందని తెలిపారు.

2లో

## పాలమూరుకు జలాలపై కర్ణాటక సీఎం కీలక హామీ

- ఆల్మట్టి నుంచి జూరాలకు నీటి విడుదలకు సానుకూల స్పందన
- కర్ణాటక సీఎంతో తెలంగాణ ప్రతినిధుల బృందం భేటీ
- సాగు తాగునీటి అవసరాలను వివరించిన మంత్రులు
- అధికారులకు వెంటనే చర్యల ఆదేశాలు



**బెంగళూరు, సెప్టెంబర్ 23.** అంతర్ రాష్ట్ర జలాల సమస్యల పరిష్కారం, ఉమ్మడి పాలమూరు జిల్లాలో నెలకొన్న నీటి ఎద్దడిని అధిగమించే లక్ష్యంతో తెలంగాణ ప్రతినిధుల బృందం కర్ణాటకలో కీలక సమావేశం నిర్వహించింది. మంత్రులు వాకిటి శ్రీహరి, జూపల్లి కృష్ణారావు నేతృత్వంలోని బృందం కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌ను మరోసారి కలిసి ఆల్మట్టి జలాశయం నుంచి జూరాల ప్రాజెక్టుకు నీటిని విడుదల చేయాలని విజ్ఞప్తి చేసింది. ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో పాలమూరు ప్రాంత ప్రజలు

## సేవా సంకల్ప్‌లో మెగా రక్తదాన శిబిరం

- నాగోల్‌లో బీజేపీయం ఆధ్వర్యంలో కార్యక్రమం
- పాల్గొన్న ఎంపీ ఈటెల రాజేందర్
- మోదీ ప్రజా జీవితానికి 25 ఏళ్లు పూర్తి
- రక్తదాతలకు కృతజ్ఞతలు తెలిపిన నేతలు





## పల్లె ప్రజలకు ఆయుర్వేదం చేరాలి: మంత్రి

- జాతీయ ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా ఉచిత శిబిరం
- ములుగు ఆసుపత్రిలో కార్యక్రమాన్ని ప్రారంభించిన సీతక్క
- ఏటూరునాగారం ఆసుపత్రి అభివృద్ధికి చర్యలు
- ప్రజలకు మెరుగైన వైద్య సేవలే లక్ష్యం

**ములుగు, సెప్టెంబర్ 23.**

ఆయుర్వేద వైద్య సేవలను పల్లె ప్రజలకు మరింత చేరువ చేయాల్సిన అవసరం ఉందని మంత్రి సీతక్క అన్నారు. 11వ జాతీయ ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా బుధవారం ములుగు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ఉచిత ఆరోగ్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్‌తో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయుర్వేద వైద్య విధానం ప్రాముఖ్యతను ప్రజలకు వివరించారు. ఆయుర్వేదం భారతీయ సంప్రదాయ

# వచ్చే ఎన్నికల్లో బీజేపీదే గెలుపు: మేకల సారంగపాణి

## - కార్యకర్తలు ప్రజా సమస్యలపై పోరాడాలి

**సికింద్రాబాద్, సెప్టెంబర్ 23, వార్తా మిర్రర్**: తెలంగాణలో రాబోయే ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్యే అభ్యర్థి మేకల సారంగపాణి ధీమా వ్యక్తం చేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వం, పార్టీ చేపడుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, నీతివంతమైన పాలన పట్ల ప్రజల్లో ఆదరణ పెరుగుతోందని, దీంతో తెలంగాణలో ప్రజలు బీజేపీ వైపు మొగ్గు చూపుతున్నారని అన్నారు. బౌద్ధనగర్‌లోని వైభవ్ ఫంక్షన్ హాల్‌లో జిల్లా పదాధికారులు, డివిజన్ అధ్యక్షులతో బుధవారం అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేకల సారంగపాణి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 17 రాష్ట్రాల్లో బీజేపీ సొంతంగా ప్రభుత్వాలను ఏర్పాటు చేసి పాలన సాగిస్తోందని, మరో ఐదు రాష్ట్రాల్లో మిత్రపక్షాలతో కలిసి ప్రభుత్వాలను నడుపుతోందని తెలిపారు. తెలంగాణలోనూ ఈసారి ప్రజలు బీజేపీని ఆదరిస్తారన్న విశ్వాసం వ్యక్తం చేశారు.ప్రజా సమస్యలపై పోరాడాలి...పార్టీ విజయానికి ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని సారంగపాణి పిలుపునిచ్చారు. ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం నిరంతరం పోరాడాలని సూచించారు. పార్టీ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో విస్తృతంగా నిర్వహిస్తూ ప్రజ కు మరింత చేరువ కావాలని కోరారు.ఇప్పటికే ఎస్ఐఆర్‌లో బీజేపీ భాగస్వామ్యం అయిందని పేర్కొన్న ఆయన.. నోటీసులు అందుకున్న మిగిలిన వారిని కూడా సమన్వయం చేసుకుని, సరైన పత్రాలు సమర్పించేలా సహకరించి వారికి ఓటు హక్కు కల్పించే బాధ్యతను కార్యకర్తలు తీసుకోవాలని సూచించారు.గణేష్ నిమజ్జనంలో సహకరించాలి...గణేష్ నిమజ్జన కార్యక్రమాల్లో కార్యకర్తలందరూ భక్తిశ్రద్ధలతో పాల్గొనాలని సారంగపాణి పిలుపునిచ్చారు. గణేష్ మండపాల నిర్వాపకులతో సమన్వయం చేసుకుంటూ నిమజ్జనం ప్రశాంతంగా, ఎలాంటి ఆటంకాలు, ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన సహాయ సహకార కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని సూచించారు.కార్పొరేషన్ ఎన్నికలే లక్ష్యంగా పనిచేయాలి...సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన పార్లమెంట్ కన్వీనర్ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే కార్పొరేషన్ ఎన్నికలను లక్ష్యంగా చేసుకుని ప్రతి కార్యకర్త పార్టీ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎస్ఐఆర్ కార్యక్రమంలో రానున్న పది రోజులపాటు అహర్నిశలు కష్టపడి పనిచేయాలని సూచించారు.కొత్తగా ఓటర్లుగా అర్హత పొందిన వారితో పాటు 18 సంవత్సరాలు నిండిన యువతను ఓటర్లుగా నమోదు చేయించేందుకు కార్యకర్తలు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. ప్రతి కార్యకర్త పార్టీ కార్యక్రమాలను తప్పనిసరిగా నిర్వహిస్తూ క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని సూచించారు.ఈ సమావేశంలో నాగేశ్వర్ రెడ్డి, కనకట్ల హరి, శ్యాంసుందర్, శారదా మల్లేష్, అజయ్ నాయుడు, కన్నాభిరామ్, ప్రకాష్ గౌడ్, నాగారం శ్యామ్, డివిజన్ అధ్యక్షులు ఈ.వి. నరేష్, ఉపేందర్ యాదవ్, కరుణాకర్, అరవింద్ కుమార్, సాయి ప్రసాద్ గౌడ్, సౌందర్య, నటరాజ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ సాయి ఎంక్లేవ్‌లో ఘనంగా గణపతి నిమజ్జన వేడుకలు

## - రూ.95,500లకు గణపతి లడ్డూ.. రూ.20 వేలలకు పవిత్ర శాలువా
## - భక్తిశ్రద్ధలతో గణనాథుడికి ఘనంగా వీడ్కోలు



**సికింద్రాబాద్, వార్త మిర్రర్ సెప్టెంబర్ 23:** శ్రీ సాయి ఎంక్లేవ్ కాలనీలో తొమ్మిది రోజుల పాటు భక్తిశ్రద్ధలతో పూజలందుకున్న శ్రీ గణనాథుని నిమజ్జన వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొమ్మిది రోజుల పాటు ప్రత్యేక పూజలు, భక్తి కార్యక్రమాలతో సందడిగా సాగిన ఉత్సవాలకు నిమజ్జనంతో ముగింపు పలికారు.ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన పవిత్ర లడ్డూ, శాలువా వేలంపాటకు భక్తుల నుంచి విశేష స్పందన లభించింది. శ్రీ గణపతి స్వామివారి పవిత్ర లడ్డూను రూ.95,500లకు పప్పుల జోసెఫ్ రెడ్డి, సుమలత దక్కించుకున్నారు. అదేవిధంగా స్వామివారి పవిత్ర శాలువాను రూ.20,000లకు రాజేష్ రెడ్డి, శ్రీమతి శశికళ కైవసం చేసుకున్నారు.ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి వేలంలో విజేతలుగా నిలిచిన వారికి లడ్డూ, శాలువాలను అందజేశారు. గణనాథుడి ప్రసాదాన్ని దక్కించుకోవడం తమకు ఎంతో ఆనందంగా ఉందని విజేతలు తెలిపారు.భక్తిశ్రద్ధలతో నిమజ్జనంఅనంతరం నిర్వహించిన శ్రీ గణపతి నిమజ్జన కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, కాలనీ వాసులు, మహిళలు, యువతతో పాటు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తుల గణపతి నామస్మరణలు, మంగళ వాయిద్యాల నడుమ గణనాథుడికి ఘనంగా వీడ్కోలు పలికారు.తొమ్మిది రోజుల పాటు ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన కాలనీ వాసులకు ఉత్సవ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. గణనాథుడి ఆశీస్సులతో కాలనీ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని నిర్వాహకులు ఆకాంక్షించారు.

# సరళ మైసమ్మ దేవాలయంలో నారాయణపురం కుమ్మర్లకు హక్కులు కల్పించాలి

## నారాయణపురం కుమ్మరి సంఘం అధ్యక్షులు లారీ బిక్షం



**సంస్థాన్ నారాయణపురం సెప్టెంబర్ 23 ( వార్త మిర్రర్):** సరళ మైసమ్మ దేవాలయంలో నారాయణపురం కుమ్మర్లకు హక్కులు కల్పించాలని బుధవారం నాయబ్ తహసీల్దార్ కు వినతిపత్రం అందజేశారు. అంతకుముందు స్థానిక ఎంపీడీవో, ఎస్ఐ కి కూడా కుమ్మరి సంఘం తరపున వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా కుమ్మరి సంఘం నారాయణపురం గ్రామ శాఖ అధ్యక్షుడు చిల ువేరు లారీ బిక్షం మాట్లాడుతూ... నారాయణపురం రెవిన్యూ పరిధిలోని రాచ కొండ గ్రామంలో ఉన్న సరళ మైసమ్మ దేవాలయం వద్ద గ్రామ పూజారులుగా నారాయణపురం కుమ్మర్లకు హక్కులు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. హిందూ సంస్కృతి, సాంప్రదాయాలను గౌరవించి అధికారులు స్థానిక గ్రామస్తులు కూడా సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కులవృత్తిలో భాగంగా దేవాలయం వద్ద అవకాశం కల్పించేలా అధికారులు చొరవ తీసుకో వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ ప్రధాన కార్యదర్శి చిలువేరు సైదులు, ఉపాధ్యక్షులు బొడ్డుపల్లి గాలయ్య, సభ్యులు చిలువేరు అంజయ్య, చిల ువేరు శంకర్,చిలువేరు ముత్యాలు,చిలువేరు క్రిష్టయ్య,సత్తయ్య, బిక్షవ ుయ్య,వెంకులు, రత్తిపల్లి యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# యువసేన యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహా హారతి

## -వేలాదిగా తరలివచ్చిన మహిళలు
## మహాహారతి నభూతో న భవిష్యత్

**కాప్రా, వార్త మిర్రర్, సెప్టెంబర్ 23 :** యువసేన యూత్ అసోసియేషన్ టీజీఐఐసీ కాలనీలో సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం మహా హారతి కార్యక్రమాన్ని అత్యంత కనుల పండుగ గా నిర్వహించారు. వేలాదిగా మహిళలు, విద్యార్థినిలు ఈ కార్యక్రమం లో పాల్గొని స్వామివారికి మహా హారతిని ఇచ్చారు.కుషాయిగూడ టీజీఐఐసీ కాలనీ గ్రౌండ్‌లో యువ సేన యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణనాథునికి మహాహారతి కార్యక్రమం బుధవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. యూత్‌సేన యూత్ అసోసియేషన్ చైర్మన్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ మహాహారతి కార్యక్రమంలో వసుంధర కాలేజీకి చెందిన వేలాది మంది విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథునికి దీపాలతో మహాహారతి నిర్వహించారు. వేలాది దీపాలు ఒకేసారి వెలిగిన దృశ్యం భక్తులను, స్థానిక ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది. గణేష్ భజనలు, భక్తి గీతాలు, రంగురంగుల విద్యుత్ దీపాలంకరణతో ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది.ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి విద్యార్థినులతో కలిసి గణనాథునికి మహాహారతి నిర్వహించారు. అనంతరం విద్యార్థులతో కలిసి నృత్యం చేయడంతో కార్యక్రమం మరింత సందడిగా మారింది. ఎమ్మెల్యేతో కలిసి విద్యార్థులు ఉత్సాహంగా నృత్యం చేయడంతో ప్రాంగణమంతా కేరింతలతో మార్మోగింది.ఈ సందర్భంగా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, యూత్‌సేన యూత్ అసోసియేషన్ చైర్మన్ సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి మాట్లాడుతూ కుషాయిగూడ టీజీఐఐసీ కాలనీలో గత 28 సంవత్సరాలుగా యూత్‌సేన యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో వినాయక చవితి ఉత్సవాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. 13 రోజుల పాటు ప్రత్యేక పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి, అనంతరం ఘనంగా నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతోందన్నారు. ఇది కేవలం మతపరమైన కార్యక్రమం కాదని, భక్తి, సంప్రదాయం మరియు ఐక్యతకు ప్రతీకగా వేలాది మంది యువతను ఒకే చోట చేర్చిన వేడుక అని పలువురు వక్తలు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కుషాయిగూడ ఎస్హెచ్ఓ భాస్కర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కాసం మహిపాల్ రెడ్డి, పోలీసు అధికారులు, వివిధ పార్టీల నాయకులు, పరిసర ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.



# మానికేశ్వరి నగర్‌లో ఘనంగా వినాయకుడి లడ్డూ వేలంపాట

## - రూ.1.08 లక్షలకు లడ్డూను దక్కించుకున్న గండికోట కుమార్
## - భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా వేలంపాట



**సికింద్రాబాద్, వార్త మిర్రర్ సెప్టెంబర్ 23...** మానికేశ్వరి నగర్‌లోని శ్రీరామ గండికోట సొసైటీ ఆధ్వర్యంలో నవరాత్రి పూజలందుకున్న విఘ్నేశ్వరుని పవిత్ర లడ్డూ వేలంపాట భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా జరిగింది. ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన ఈ వేలంపాటలో భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు.లడ్డూ వేలంపాటలో సికింద్రాబాద్ డీసీసీ ప్రధాన కార్యదర్శి, వడ్డే ఓబన్న ఉత్సవ కమిటీ సభ్యుడు గండికోట కుమార్ పోటీపడి రూ.1,08,000 (లక్షా ఎనిమిది వేల రూపాయలు) అత్యధికంగా వేలం పాడి పవిత్ర లడ్డూను కైవసం చేసుకున్నారు.ఈ సందర్భంగా గండికోట కుమార్ మాట్లాడుతూ విఘ్నేశ్వరుని లడ్డూను వేలంలో దక్కించుకోవడం ఆనందంగా ఉందని, గణనాథుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు.వేలంపాట కార్యక్రమంలో శ్రీరామ గండికోట సొసైటీ కుటుంబ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కారయ్రక్రమాన్ని విజయవంతం చేశారు. భక్తుల ఉత్సాహంతో వేలంపాట సందడిగా సాగింది. వినాయకుడి ఆశీస్సులతో ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో ఉండాలని నిర్వాహకులు ఆకాంక్షించారు. బస్తీ ప్రజలు గణపతి దీవెనలతో సుఖసంతోషంగా ఉండాలని గండికోట కుమార్‌డీసీసీ ప్రధాన కార్యదర్శి, సికింద్రాబాద్‌వడ్డే ఓబన్న ఉత్సవ కమిటీ సభ్యుడు ఆకాంక్షించారు.

# తెలంగాణ జనసమితి జిల్లా ఉపాధ్యక్షుడిగా బార్మోజు వెంకటాచారి

## - మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా బాధ్యతలు అప్పగింత
## - పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్న నూతన ఉపాధ్యక్షుడు




**సికింద్రాబాద్, వార్త మిర్రర్ సెప్టెంబర్ 23....** మేడ్చల్--మల్కాజిగిరి జిల్లాలో తెలంగాణ జనసమితి పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడిగా బార్మోజు వెంకటాచారి నియమితులయ్యారు. తెలంగాణ జనసమితి రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ ఎం. కోదండరామ్ ఆదేశాల మేరకు, పార్టీ మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు లక్ష్మారెడ్డి నేతృత్వంలో వెంకటాచారికి అధికారిక నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, పార్టీ అధిష్టానం ప్రతినిధులు మాట్లాడుతూ బార్మోజు వెంకటాచారికి పార్టీ పట్ల ఉన్న నిబద్ధత, ప్రజాసేవ పట్ల అంకితభావాన్ని కొనియాడారు. జిల్లాలో పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంతో పాటు స్థానిక ప్రజా సమస్యలపై పోరాటం చేయడంలో ఆయన కీలకంగా వ్యవహరిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.రాబోయే రాజకీయ సవాళ్లను సమర్థంగా ఎదుర్కొనేలా పార్టీ శ్రేణులను సమన్వయం చేసి, క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడంలో నూతన జిల్లా ఉపాధ్యక్షుడి నాయకత్వం కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.ప్రజాస్వామ్య పాలన కోసం కృషితన నియామకంపై బార్మోజు వెంకటాచారి స్పందిస్తూ తనపై నమ్మకంతో కీలక బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ ఎం. కోదండరామ్, జిల్లా అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, పార్టీ అగ్రనాయకత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.జిల్లా అధ్యక్షుడి సారథ్యంలో తెలంగాణ జనసమితి ఆశయాల సాధన కోసం నిరంతరం శ్రమిస్తానని చెప్పారు. సామాజిక న్యాయం, ప్రజా స్వామ్య పాలన కోసం ప్రజల పక్షాన నిలబడి పనిచేస్తానని, స్థానిక సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.బార్మోజు వెంకటాచారి నియామకం పట్ల పార్టీ శ్రేణులు, స్థానిక నాయకులు, వివిధ ప్రజా సంఘాల ప్రతినిధులు వ్యక్తం చేశారు. నూతన జిల్లా ఉపాధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలిపారు.

# పట్టణ గౌడ సంఘం ఆధ్వర్యంలో గణేష్ నిమజ్జనోత్సవాలు

## - భక్తిశ్రద్ధలతో లడ్డూ వేలం



**వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 23** జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణ గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ద్వితీయ సంవత్సరం వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా ముగిశాయి. ఉత్సవాల్లో భాగంగా బుధవారం గణనాథుడి నిమజ్జనోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గణ నాథుడి లడ్డూ ప్రసాదానికి వేలం పాట నిర్వహించగా సంఘ సభ్యుడు మొగిలిపాక మహేశ్ గౌడ్ రూ.4,516లకు లడ్డూను కైవసం చేసుకున్నారు. మహిళలు, సంఘ సభ్యులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో నిమజ్జనోత్సవాన్ని నిర్వహించారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో తగ్గిన విద్యార్థుల సంఖ్య...

# కాంగ్రెస్ సర్కార్ వైఫల్యానికి నిదర్శనం

### మాజీ మంత్రి సబితా ఇంద్రా రెడ్డి

**బాలాపూర్, మన వార్త మిర్రర్** అసమర్థ కాంగ్రెస్ పాలనలో ప్రభుత్వ పాఠశాలల్లో ఏకంగా మూడున్నర లక్షలకు పైగా విద్యార్థుల సంఖ్య తగ్గడం అత్యంత ఆందోళనకరమని మాజీ విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. విద్యాశాఖ మంత్రిగా కూడా ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైఫల్యానికి ఇది నిలువెత్తు నిదర్శనమని విమర్శించారు.బీ ఆర్ ఎస్ హయంలో సర్కారీ బడుల్లో 30,09,212 విద్యార్థులు చదివితే, అది ఈ ఏడాది 26,52,162 సంఖ్యకు పడిపోవడానికి కాంగ్రెస్ సర్కార్ చేతకానితేనమే ప్రధాన కారణమన్నారు. వెయ్యి రోజుల ఈ విఫల పాలనలో, నిరుపేద తల్లిదండ్రులకు ప్రభుత్వ విద్యా వ్యవస్థపై నమ్మకం పూర్తిగా సన్నగిల్లడం వల్లే ఈ దుస్థితి తలెత్తిందని పేర్కొన్నారు. కేసీఆర్ పాలనలో పకడ్బందీ ప్రణాళికలు, వేలకోట్ల నిధులతో ప్రభుత్వ విద్యా రంగాన్ని, గురుకులాలను బలోపేతం చేస్తే, కాంగ్రెస్ సర్కారు అడుగడుగునా విధ్వంసం చేస్తోందని విమర్శించారు.ఓవైపు ప్రభుత్వ పాఠశాలల సంఖ్యను కుదించే కుట్ర చేస్తూ, పేదల జీవితాలతో చెలగాటం ఆడుతున్న ఈ కాంగ్రెస్ సర్కారుకు విద్యార్థులు, వారి తల్లిదండ్రుల చేతిలోనే గుణపాఠం తప్పదని హెచ్చరించారు.



## బాలాపూర్ గణనాథుని సన్నిధిలో

# మాజీ మంత్రులు కేటీఆర్, సబితమ్మ



**బాలాపూర్, మన వార్త మిర్రర్ :** మహేశ్వరం నియోజకవర్గంలోని బాలాపూర్ భారీ గణనాథుడిని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్, మాజీ విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి లు దర్శిం చుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎల్బీనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి , ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి , రాజేంద్రనగర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి బాలాపూర్ గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.అనంతరం బడంగ్‌పేట్‌లోని భారీ గణ నాథుడిని కూడా దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమాల్లో బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు కళ్లెం నిరంజన్ రెడ్డి , గణేష్ ఉత్సవ సమితి సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గణనాథుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని మాజీ మంత్రులు కేటీఆర్, సబితా ఇంద్రారెడ్డి లు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వంగేటి లక్ష్మీ లక్ష్మారెడ్డి, కళ్లెం ఎల్లారెడ్డి, చిగురింత పెద్ద నరసింహారెడ్డి, గుండోజి రఘునందన్ చారి, అత్తాపురం శ్రీనివాస్ రెడ్డి, జూకంటి సురేష్ గౌడ్, తిమ్మని గిరేష్, మున్నా, అరవింద్ గౌడ్, విజయ్, రితున్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వివేకానంద యువ కేంద్ర ఆధ్వర్యంలో

# వైభవంగా వినాయక నిమజ్జన శోభాయాత్ర.!

**-గుమ్మడికాయను కొట్టి శోభాయాత్రని ప్రారంభించిన- అధ్యక్షులు రాపర్తి వెంకటేష్ గౌడ్**

**-గణనాథుడి లడ్డును 50.116/ రూపాయలకు సొంతం చేసుకున్న- సురపల్లి బ్రదర్స్**







**యాదాద్రి మన వార్త మిర్రర్ ప్రతినిధి సంస్థాన్** నారాయణపురం మండల కేంద్రంలో వివేకనంద యువకేంద్ర ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయక శోభయాత్రను అత్యంత వైభవంగా నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో శోభాయాత్రలో కోలాటాల ప్రదర్శన మంగళ వాయిద్యాల మధ్య ఆకర్షణగా నిలిచింది. కోలాట ప్రదర్శనను గ్రామ ప్రజలు ఆసక్తిగా చూశారు. అనంతరం నిర్వహించిన లడ్డు వేలం పాటలో 50.116/ రూపాయలకు సురపల్లి బ్రదర్స్ సూరపల్లి వెంకటేష్, సురపల్లి గణేష్, పవిత్రమైన లడ్డును సొంతం చేసుకున్నారు. వినాయక నవరాత్రులు అత్యంత భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించిన లడ్డు మీ సొంతం కావడం అభినందనీయమని సురపల్లి బ్రదర్స్ ను అభినందించిన వివేకానంద యువకేంద్ర అధ్యక్షులు రాపర్తి వెంకటేష్ గౌడ్, వినాయక శోభయాత్రలో పాల్గొన్న వివేకానంద యువకేంద్ర గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు వంగరి రఘుపతి, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు సూరపల్లి వెంకటేష్, సింగం భాస్కర్, ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి గొల్లూరి యాదగిరి సాగర్, రాసాల యాదయ్య సాగర్, నీళ్ల శ్రీధర్ గౌడ్, దోర్నాల శ్రీధర్, శ్రీధర్ రాజు, పున్న బలరాం, రాచకొండ రవీంద్ర చారి, ప్రదీప్ గౌడ్, రిపోర్టర్ సంగిశెట్టి ధనంజయ్,రాపర్తి కర్ణాకర్ గౌడ్, నటరాజ్ చారి, పాలకూర వెంకటేష్ గౌడ్, సుధాకర్ చారి తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా బలరామ జయంతి, రైతు దినోత్సవ వేడుకలు

**వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబరు 23**బలరామ జయంతిని పురస్కరించుకుని జగిత్యాల జిల్లా రాయికల్ మండలశీ లోని కిష్టంపేట, అయోధ్య, ఉప్పు మడుగు, కుమ్మరిపల్లి, చెర్లకొండాపూర్ లో భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో బుధవారం రోజున బలరాం జయంతి, రైతు దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు జెండాను ఎగరవేసి బలరాముడికి పూజలు నిర్వహించారు. అనంతరం రైతుల సంక్షేమం, వ్యవసాయ అభివృద్ధి, రైతులకు అండగా నిలుస్తూ వ్యవసాయ రంగ అభివృద్ధికి కృషి చేయాలని ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భారతీయ కిసాన్ సంఘ్ జోనల్ అధ్యక్షులు రావుల లింగారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు తిరుమల శంకర్, మండల అధ్యక్షులు బొడ్గం శైలేందర్ రెడ్డి, గ్రామశాఖ కమిటీ సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## గణనాథుని సన్నిధిలో గోలి శ్రీనివాస్ రెడ్డి



**కల్వకుర్తి సెప్టెంబర్ 23 వార్త మిర్రర్ ప్రతినిధి:-** కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని వివిధ కాలనీల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, కల్వకుర్తి మాజీ మున్సిపల్ చైర్మన్ ఏడ్మ సత్యంతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా మండపాల్లో కొలువుదీరిన గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి ఆశీస్సులు పొందారు.వినాయక మండపాల నిర్వాహకులు, భక్తులతో కలిసి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న గోలి శ్రీనివాస్ రెడ్డి.. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. అలాగే కల్వకుర్తి నియోజక వర్గం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చెందాలని గణనాథుడిని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నాగులు నాయక్, కల్వకుర్తి కౌన్సిలర్ రామ్ నాయక్, మాజీ కౌన్సిలర్ తాహిర్ అలీ, మాజీ సర్పంచ్ అంజి నాయక్, వార్డు సభ్యులు ముత్యాల నరేష్, కృష్ణతో పాటు నాయకులు బాలు, మహేష్, శ్రీను, సాయి, మొగులలీ, గణేష్, అనిల్, సాయి కుమార్, మధు, కార్తీక్, రాజు, అంజి, నితిన్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జనాలకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు..!

### -పలు నిమజ్జనప్రాంతాలను పరిశీలించిన- జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్



**యాదాద్రి మన వార్త మిర్రర్ ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లాలో ఈ రోజు నుండి జరుగుతున్నా వినాయక నిమజ్జనాలను పురస్కరించుకొని యాదాద్రి, భువనగిరి డివిజన్ల పరిధిలోని పలు నిమజ్జన ప్రాంతాలను జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ క్షేత్రస్థాయిలో సందర్శించి ఏరాఏట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆలేరు గోదుమకుంట, యాదగిరిగుట్ట నల్ల చెరువు, రాగిర్ చెరువు, బీబీనగర్ చెరువు, భువనగిరి చెరువు తదితర నిమజ్జన ప్రాంతాలను సందర్శించి అక్కడ చేపట్టిన భద్రతా, బారికేడింగ్, లైటింగ్ తదితర ఏర్పాట్లను పరిశీలించారు.నిమజ్జన ప్రాంతాల్లో విధులు నిర్వహించే పోలీసు సిబ్బందికి ఎస్పీ పలు సూచనలు చేశారు. భక్తులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. అవసరమైన మేరకు పోలీసు సిబ్బందిని కేటాయించినట్లు తెలిపారు.అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ వినాయక నిమజ్జనాలు ప్రశాంతంగా, సురక్షితంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.అలాగే శోభాయాత్రల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రతి ఒక్కరూ సంయమనంతో వ్యవహరించాలని, పోలీసులకు సహకరించాలని ఎస్పీ ప్రజలకు సూచించారు.“ప్రజల భద్రతే పోలీసుల ప్రధాన ప్రాధాన్యత. ప్రతి ఒక్కరి సహకారంతో వినాయక నిమజ్జనాలను ప్రశాంతంగా నిర్వహిద్దాం” అని ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ తెలిపారు.ఈ సందర్శనలో జిల్లా ఎస్పీ తో పాటు డీఎస్పీలు శ్రీనివాస్ నాయుడు, రవీందర్, ప్రభాకర్ రెడ్డి గార్లు, సిఐలు, ఎస్ఐలు ఇతర సిబ్బంది పాల్గొన్నారు

## 11వ జాతీయ ఆయుర్వేదిక దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న- సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి

### - సాంప్రదాయ వైద్య విధానాలను ప్రోత్సహించడమే ఆయుర్వేద దినోత్సవ ముఖ్య ఉద్దేశం- మెడికల్ ఆఫీసర్ కవిత



**యాదాద్రి మన వార్త మిర్రర్ ప్రతినిధి**సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో స్థానిక చౌరస్తాలో ఆయుర్వేదిక్ దవాఖానలో 11వ జాతీయ ఆయుర్వేదిక దినోత్సవశీ లో పాల్గొన్న సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి- లింగస్వామి సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఆయుర్వేదం, ప్రకృతి వైద్యం యునాని, సిద్ధ హోమియోపతి వంటి సాంప్రదాయ వైద్య విధానాలను ప్రోత్సహించడమే ఆయుర్వేద దినోత్సవం ముఖ్య ఉద్దేశం అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పల్లె మల్లారెడ్డి, మెడికల్ ఆఫీసర్ ఆయుర్వేదిక్ డాక్టర్ కవిత, వార్డు సభ్యులు కట్ల వనజ భాస్కరాచారి, పందుల యాదగిరి గౌడ్, మహమ్మద్ అలీమా యూసఫ్ ఖాన్, మాజీ వార్డ్ సభ్యులు మహమ్మద్ ముస్తఫా ఖాన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాపర్తి బుచ్చ గౌడ్, గుత్త శేఖర్ రెడ్డి, గునిగంటి రాజు గౌడ్ , జక్క బుషి, యువజన కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి ఉప్పల నాగరాజు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ సహాయ కార్యదర్శి రేవనపల్లి గోపాల్, క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ ఉప్పల వెంకటేష్, సత్య టీవీ రిపోర్టర్ చిలువేరు సైదులు, యువజన కాంగ్రెస్ నాయకుడు బానోతు కిరణ్, గణేష్, సుక్క చలమంద, చింతకింది వీరయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కిష్టంపేట అంగన్వాడీలో ఘనంగా పోషకాహార అవగాహన



**వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 23**గర్భిణులు, బాలింతలు, చిన్నారులు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోవడం ద్వారా రక్తహీనతను నివారించి, ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించవచ్చని అంగన్వాడీ టీచర్లు మ్యాకల దివ్య, అన్నపూర్ణ అన్నారు. జాతీయ పోషణ మాసం ఉత్సవాల్లో భాగంగా జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కిష్టంపేట అంగన్వాడీ కేంద్రంలో బుధవారం రోజున పోషకాహార అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ?ఈ సందర్భంగా ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, చిరుధాన్యాలు (మిల్లెట్స్), మొలకెత్తిన గింజలు, గుడ్లతో ప్రత్యేక ఆహార పదార్తాల గురించి అవగాహనా కల్పించారు. ఏయే ఆహార పదార్థాల్లో ఎలాంటి విటమిన్లు, పోషకాలు ఉం టాయో తల్లులకు వివరించారు. అనంతరం గర్భిణీలకు సీమంతం, పిల్లలకు అన్న ప్రాసన చేశారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ ఆకుల అంజయ్య గౌడ్, ఉపసర్పంచ్ చాంద్ పాషా, కార్యదర్శి ప్రతిభ, వార్డ్ సభ్యులు మ్యాకల పురుషోత్తం, మంగళరాపు మహేష్, ముల్క విజయ్, నాయకులు జోగినిపెల్లి సత్తయ్య, ఆశా కార్యకర్తలు అన్నపూర్ణ, లావణ్య, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, పిల్లలు, తల్లులు పాల్గొన్నారు.

## తప్పిపోయిన వ్యక్తి ఆచూకీ తెలిస్తే సమాచారం ఇవ్వండి



**వార్త మిర్రర్ సెప్టెంబర్ 24 నవాబు పేట్** పి.గోపాల్ రెడ్డి (55) అనే వ్యక్తి ఈ నెల 14వ తేదీ నుంచి కనిపించకుండా పోయారు. కుటుంబ సభ్యుల సమాచారం ప్రకాం, ఆయన చివరిసారిగా హైదరాబాద్‌లోని నాంపల్లి రైల్వే స్టేషన్ వద్ద కనిపించినట్లు తెలిపారు. అప్పటి నుంచి ఆయన ఆచూకీ లభించకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నా రు.తపిప్పో యిన వ్యక్తి వివరాలు ఇలా ఉన్నా యి. పేరు పి . గోపాల్ రెడ్డి, వయస్సు 55 సంవత్సరాలు, తండ్రి పేరు కృష్ణా రెడ్డి. ఎత్తు సుమారు 5.6 అడుగులు, రంగు తెలుపు. తప్పిపోయిన సమయంలో తెలుపు రంగు చొక్కా ధరించి ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయన తెలుగు భాష మాట్లాడతారు.గోపాల్ రెడ్డి ఆచూకీ కోసం కుటుంబ సభ్యులు, బంధువులు, పోలీసులు గాలింపు చర్యలు చేపడుతున్నారు. నాంపల్లి రైల్వే స్టేషన్‌తో పాటు పరిసర ప్రాంతాల్లో ఎవరైనా ఆయనను చూసినా లేదా ఆయనకు సంబంధించిన సవ మాచారం తెలిసినా వెంటనే కుటుంబ సభ్యులకు సమాచారం అందించాలని కోరారు .ఆచూకీ తెలిసిన వారు 8919248973, 9030080734, 7661000570 నంబర్లకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అలాగే 100 లేదా 112కు సమాచారం అందించడంతో పాటు సమీపంలోని పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలని కోరారు.గోపాల్ రెడ్డి ఆచూకీ కోసం ప్రతి ఒక్కరూ ఈ సమాచారాన్ని షేర్ చేసి కుటుంబ సభ్యులకు సహకరించాలని విజ్ఞప్తి.

## రూ. 5, లక్షల 5 వేల,116 పలికిన ప్రశాంత్ నగర్ కాలనీ సంక్షేమ సంఘం గణపతి లడ్డు

**లడ్డూను దక్కించుకున్న విజన్ బిల్డర్స్ అధినేత మామిళ్ళపల్లి ఓంకార్ చౌదరికి లడ్డును అందజేసిన ఉత్సాహ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు నేలపాటి రామారావు, లగ్గోని శ్రీధర్ గౌడ్**



**ఎల్బీనగర్, 23 సెప్టెంబర్ :**వనస్థలిపురంలోని ప్రశాంతనగర్ కాలనీలో ప్రశాంతనగర్ గణేశ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేశ మండపంలో బుధవారం స్వామివారి పవిత్ర లడ్డూ ప్రసాదం వేలం పాటను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ఈ లడ్డూ వేలం పాటలో భక్తులు, కాలనీ వాసులు ఉత్సాహంగా పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పాల్గొనగా భక్తిశ్రద్ధలతో పోటా పోటీగా నిర్వహించిన లడ్డు వేలం పాటలు స్థానికంగా నివాసముంటున్న బిల్డర్ మామిళ్ళపల్లి ఓంకార్ చౌదరి రూ.5,05,116/- (ఐదు లక్షల ఐదు వేల నూట పదహారు రూపాయలు) కు లడ్డూ ప్రసాదాన్ని దక్కించుకున్నారు.లడ్డూ ప్రసాదాన్ని కైవసం చేసుకున్న విజన్ బిల్డర్స్ అధినేత ఓంకార్ చౌదరి మరియు వారి కుటుంబ సభ్యులు ఎంతో ఆనందం, సంతోషం వ్యక్తం చేశారు. గణేశుడి ఆశీస్సులతో తమ కుటుంబానికి, కాలనీ వాసులకి ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, ఐశ్వర్యం కలగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ప్రశాంతనగర్ గణేశ ఉత్సవ కమిటీ అధ్యక్షులు నేలపాటి రామారావు మాట్లాడుతూ గణేశ నవరాత్రి ఉత్సవాలను కాలనీ వాసులందరి సహకారంతో భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నామని తెలిపారు. లడ్డూ వేలం పాటలో ఉత్సాహంగా పాల్గొన్న భక్తులకు, కాలనీ వాసులకు మరియు లడ్డూను దక్కించుకున్న ఓంకార్ చౌదరి కుటుంబ సభ్యులకు గణేశ ఉత్సవ కమిటీ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సాహ కమిటీ ప్రధాన కార్యదర్శిలగ్గోని శ్రీధర్ గౌడ్,ప్రశాంతనగర్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, కాలనీ సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు.

### సంస్థాన్ లో ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో

# ఆయుర్వేద దినోత్సవ వేడుకలు

**- ఆయుర్వేదం పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి- మెడికల్ ఆఫీసర్ కవిత**




**యాదాద్రి వార్త మన మిర్రర్ ప్రతినిధి** సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో ఆయుర్వేద దినోత్సవ వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులచే ఆయుర్వేదం పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మెడికల్ ఆఫీసర్ కవిత మాట్లాడుతూ ఆయుర్వేదంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని 11వ ఆయుర్వేద దినోత్సవాన్ని పురస్కరించుకుని నారాయణపూర్ మండల కేంద్రం ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల మెడికల్ ఆఫీసర్ కవిత, పిడి కళావతి, ప్రిన్సిపల్ ఆర్ రమాదేవి ఆధ్వర్యంలో ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఆయుర్వేదంపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఆఫీసర్ కవిత మాట్లాడుతూ ఆయుర్వేదం, యోగా, ప్రకృతి వైద్యం, యునాని, సిద్ధ, హోమియోపతి వంటి సంప్రదాయ వైద్య విధానాలను ప్రోత్సహించడమే ఆయుర్వేద దినోత్సవం ముఖ్య ఉద్దేశమన్నారు. విద్యార్థులకు దినచర్య, ఆహారపు అలవాట్లు, వ్యాయామం, యోగా తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ ఆయుర్వేద వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో కల్లెట్ల నర్సింగ్ సాగర్, యోగ ఇన్స్టిట్యూట్ అధినేత సైదులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## మండప సందర్శన కాదు.. యువతతో కలిసి సాగుతున్న సేవా ప్రయాణం

**తార్నాకలో గణేష్ ఉత్సవాల సందర్భంగా సేవా కార్యక్రమాలపై శ్రీరామ్**
**ఇప్పటివరకు 14 అన్నవితరణలు..**
**22కు పైగా మండపాల్లో సేవా కార్యక్రమాలు**
**.యువతను ప్రోత్సహించడం.. ప్రజలతో మమేకం కావడమే లక్ష్యమని వెల్లడి**



**సికింద్రాబాద్, వార్త మిర్రర్ సెప్టెంబర్ 23**: గణేష్ ఉత్సవాల సందర్భంగా తార్నాకలో చేపడుతున్న మండప సందర్శనలు కేవలం కార్యక్రమాలకు హాజరు కావడం, ఫొటోలు దిగడం కోసం కాదని, యువతతో మమేకమై వారి సేవా కార్యక్రమాలకు ప్రోత్సాహం అందించడమే ప్రధాన ఉద్దేశమని భారతీయ జనతా పార్టీ మహంకాళి జిల్లా జిల్లా మేధావుల విభాగం కన్వీనర్, తార్నాక సేవా--25 నిర్వాహకుడు శ్రీరామ్ తెలిపారు.ఈ మేరకు ఆయన మీడియా మిత్రులకు విడుదల చేసిన బహిరంగ లేఖలో తన సేవా కార్యక్రమాల ఉద్దేశాన్ని వివరించారు. తార్నాకలో గణేష్ ఉత్సవాల సందర్భంగా మండపం నుంచి మండపానికి వెళ్తున్న ప్రతి అడుగు వెనుక ఒక నిర్దిష్టమైన ఉద్దేశం ఉందని పేర్కొన్నారు. తార్నాక యువతను నేరుగా కలుసుకోవడం, వారి ఉత్సాహాన్ని ప్రోత్సహించడం, సే వా కార్యక్రమాలకు సాధ్యమైనంత మేర సహకారం అందించడం, ప్రజలకు మరింత చేరువ కావడమే తన లక్ష్యమని తెలిపారు.14 అన్నవితరణలు.. 22కు పైగా మండపాల్లో సేవఇప్పటివరకు తార్నాకలో 14 అన్నవితరణ కార్యక్రమాలు, 22కు పైగా గణేష్ మండపాల్లో సేవా కార్యక్రమాల్లో పాల్గొనే అవకాశం లభించిందని శ్రీరామ్ తెలిపారు. ప్రజా జీవితంలో ఒక కార్యక్రమాన్ని కేవలం ఫొటోలతో కాకుండా, దాని వెనుక ఉన్న ఉద్దేశంతో కూడా చూడాలని మీడియా మిత్రులను ఆయన కోరారు. యువతను ప్రోత్సహించడం, సేవాభావాన్ని గౌరవించడం, ప్రజలతో మమేకం కావడం, అవసరమైన చోట అండగా నిలవడం, తార్నాకలో సేవా సంస్కృతిని మరింత బలోపేతం చేయడం తన లక్ష్యాలని స్పష్టం చేశారు.'ఇది ఒక్కరి కార్యక్రమం కాదు' తార్నాకలో కొనసాగుతున్న సే వా కార్యక్రమాలు ఒక్కరి కార్యక్రమం కాదని, ప్రజలు, యువత, మండప నిర్వాహకులు, నాయకులు కలిసి నిర్మిస్తున్న ఆత్మీయ సేవా బంధమని శ్రీరామ్ పేర్కొన్నారు."కెమెరాలో కనిపించే క్షణం కొన్ని సెకన్లు మాత్రమే.. ప్రజల కోసం చేసిన సేవ ఇచ్చే గుర్తింపు మాత్రం మనసుల్లో ఎక్కువకాలం నిలుస్తుంది" అని ఆ యన పేర్కొన్నారు.వినాయకుడి ఆశీస్సులతో ఈ సేవా ప్రయాణం ఇక్కడితో ఆగదని, భవిష్యత్తులో మరిన్ని మండపాలను సందర్శిస్తూ యువతతో మరిన్ని కార్యక్రమాలు నిర్వహించి, తార్నాక ప్రజల మధ్య మరింత బాధ్యతతో సేవా కార్యక్రమాలను కొనసాగిస్తానని శ్రీరామ్ తెలిపారు."సేవే సంకల్పం.. ప్రజలే ప్రాధాన్యం" అనే నినాదంతో ఈ కార్యక్రమాలను కొనసాగిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.



# తార్నాకలో ఘనంగా గణేష్ పూజా కార్యక్రమం

**- స్ట్రీట్ నంబర్--1లో ప్రత్యేక పూజలు**
**-పాల్గొన్న ఆర్టీఏ సభ్యుడు సురేష్ లాల్ నేతికర్, కాంగ్రెస్ నాయకుడు కమలేష్ యాదవ్**

**సికింద్రాబాద్, వార్త మిర్రర్ సెప్టెంబర్ 23:** గణేష్ ఉత్సవాలను పురస్కరించుకుని తార్నాక స్ట్రీట్ నంబర్--1లో బుధవారం గణేష్ పూజా కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి భక్తులు నైవేద్యాలు సమర్పించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ ఆర్టీఏ సభ్యుడు సురేష్ లాల్ నేతికర్, కాంగ్రెస్ నాయకుడు కమలేష్ యాదవ్ పాల్గొని గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ప్రాంతం అభివృద్ధి చెందాలని వినాయకుడిని ప్రార్థించారు.గణేష్ ఉత్సవాలు ప్రజలందరినీ ఒకే వేదికపైకి



తీసుకువచ్చి ఐక్యత, భక్తి, సామాజిక స్ఫూర్తిని పెంపొందిస్తాయని పాల్గొన్న వారు పేర్కొన్నారు. ఉత్సవాలను ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు.కార్యక్రమంలో స్థానికులు, గణేష్ ఉత్సవ నిర్వాహకులు, యువత, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజల్లో భాగస్వాములయ్యారు. భక్తులతో మండప ప్రాంగణం సందడిగా మారింది.

## ఘనంగా వినాయక చవితి ఉత్సవాలు

**- కుటుంబ సమేతంగా పూజలో పాల్గొన్న వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు చౌలా హరిబాబు**

**సికింద్రాబాద్, వార్త మిర్రర్ సెప్టెంబర్ 23 ....** స్వామి వివేకానంద యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినాయక చవితి ఉత్సవాలు భక్తిశ్ర ద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు.ఈ సందర్భంగా ఎర్రకుంట వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు చౌలా హరిబాబు కుటుంబ సమేతంగా మండపానికి విచ్చేసి గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజ లందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో కొమ్మగోల వెంకటేశ్వర్లు, ఫసిద్దిన్, కాల్వ యాది, ఆశన్నతో పాటు ఉత్సవ కమిటీ సభ్యులు, స్థానికులు పాల్గొని పూజా కార్యక్రమాల్లో భాగస్వాములయ్యారు. భక్తులతో మండపం సందడిగా మారింది. ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు.

